# ఆంధ్రభూమి వినోదాత్మ సాహితి

ఆదివారం 2-11-1975


# నాలెగూడు

"నాకూ బ్రతుకుకావాలి నిండైన జీవితం కావాలి హాయిగా తృప్తిగా ఈపిరి పీల్చుకునేస్వేచ్ఛకావాలి ఈ దానిన బ్రతుకువద్దు నాదిగాని యీ తిండి నాకు గాని యీ మనుష్యులక్రుత్రిమ మమతలు. ఏవీ నాకువద్దు.నా యీ ముప్పయిఏళ్ళ జీవితం? అబ్బా! అసలు నిసలేనక్కి.ఎంత వృధాచేసుకున్నాను! ఎంతగా ఓడిపోయాను! చీ, చీ. ఇక లాభంలేదు. ఇంక నేను ఉండలేను. గడచినకాలం చీ. చీ. ఎంతనీచం.దానినకంటే దానినగా హీనాతిహీనంగా కుక్కకన్నా తక్కువగా యీ పంచలో....."

కొండలు రాత్రి పన్నెండు గంటలకు యింట్లోనుండి బయటకువచ్చి ఒక్కసారి వెనుదిరిగి చూసాడు.అతనికి గతం కండ్ల ముందు కదలాడింది.

ప్రస్తుతం సబ్‌యిన్‌స్పెక్టర్ హోదాలో ఉన్న తన బావ రంగారావు ఒకప్పుడు పోలీస్‌కానిస్టేబుల్ రంగడు మాత్రమే! తన అక్క రావులమ్మను- ఎస్. ఐ అయినాక రమణిగా మార్చాడు.మేన తల్లిదన్ని,పైనకు ఆశపడకుండా పెండ్లిచేసుకున్నాడు రంగడు అలియాస్ రంగారావు.ఉన్నదియొద్దలే కనుక. అప్పటికే కొండలు అమ్మ అయ్యి చావడంతో "నువ్వూ హాలోనే రారా కొండలూ!" అన్నాడు. అక్క, బావ, యిద్దరూను! ఇప్పుడైతే తన పేరు కూడా కొండ్రావు అని చెప్పుకుంటున్నాడు.

రంగారావు కానిస్టేబుల్‌గా ఉన్నప్పుడు అంతా సవ్యంగానేఉంది, ఇంట్లో పిల్లా జెల్లా లేకపోవడంతో కొండలుకూడా ఏదేళ్ళ బుడతకు కాబట్టి ఆపనీ యీపనీ అందించడానికి, యింట్లో రావులమ్మఒకతే ఉన్నా, వీడు తోడుగా వామన గుంటలు తడడానికి పనికొచ్చాడు.

అలా కానిస్టేబుల్‌గానే యిద్దరు పిల్లలు పుట్టారు. సదరు రంగారావు అనబడే రంగడికి! కొండలికీ వామనగుంటలు అదే దెములేకుండా పోయింది, పిల్లల్ని అడించడం, మూతులు కడగడం, పక్క లేయడం, నిద్రపుచ్చడంతో సరిపోయేది.

ఆ తరువాతనే జమేదారు అయ్యాడు రంగడు. జమేదారు నుండి మోరీలుగా మొత్తం ఓ పదేళ్ళు పనిచేసాడు. ఈ కాలంలోనే మరో నలుగురు పిల్లల్నికూడా కన్నాడు. మొత్తం ఆరరజను అయ్యాక- అబ్బో చాలామందయ్యారు అనుకొని అంతటితో ఆపేసాడు.అప్పటివరకూ, "మన్నెపువాళ్ళ"ని రాయించుకోబట్టి పిల్లలకు స్కూలుజీతాలు పుస్తకాలు అన్నీ ఫ్రీగా చేయించుకున్నాడు.

కొండలికి వీళ్ళను స్కూళ్ళకు పంపడం కూరగాయలుతేవడం, బాసన్లుకడగడం పనులలో సతమతమయ్యేవాడు. ఓ క్షణం తనను గురించిన ఆలోచనకూడాలేదు కాదు, కేవలం మీటనొక్కితే పనిజేసేయంత్రంలా సూర్యోదయానికి పనిలో మునిగిపోయేవాడు.

ఇలా ఉండగానే రాజ్యాంగంలో కొత్త సూత్రాలు వచ్చాయి. ఈ కొత్తవధకాలవల్ల నిమ్నకులాలవారికి మంచి అవకాశాలు లభించాయి. మన్యపోదని రంగడికి ఆమేనుగా ప్రమోషన్‌వచ్చింది. ప్రమోషన్ రావడంలోనే ఆ ఊరినుండి చాలా దూరంగా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు.

అక్కడే రంగడు అమీన్‌సాబ్ రంగారావుగా రావులమ్మ-రమణిగా మారిపోయారు.పిల్లలంతా స్కూళ్ళకిపోతున్నారు.

కొండలికి పనిపరి ఎక్కువయింది.

రామమ్మగా ఉన్నప్పుడు రమణి పంటంతాచేసేది. పైగా చాలా బక్కగా ఉండేది. ఇప్పుడు భర్త పదవిపై మెట్టెక్కడంతో, తను మెట్టెక్కలేనంత లావయిపోయింది. హై.బి.పి అన్నాడు డాక్టరు ఒకటే ఆయాసం, పడుతూనే

## రాజీవ

అన్నీ తింటూంటుంది. దానికితగినట్లు ఒకటే చుట్టాలు. అమీన్‌సాబుని డైరెక్టుగా చూడానికి వచ్చేకేసులు కొన్ని ట్రాన్స్‌ఫోర్‌ఛానల్ రమణి ద్వారా వచ్చే కేసులు కొన్ని! ఏకేసుకైనా, యింటికొచ్చినవాటికి చాయ్ అందివ్వాలి. రమణి డ్రాయింగు రూమునుండే అన్నీ జారీ చేస్తూంటుంది.

కొండలికి ఇపుడు వంటగది దాటి వచ్చే వీలులేదు. తయారుచేసిన టీ కూడా అందరికీ యివ్వడానికి కొండల్ని తేవడ్డని ఆంక్షపెట్టారు. కారణం ఏమిటి! "ఎవరు?" యితనంటే మరీ "పనివాడు" అనలేకపోతుంది-రావులమ్మ."ఓలమ్మా!" అంటూదేమో కొండలు అని మరో భయం తన పిల్లలు అరమరికనుండికి అమీన్‌సాబ్ పిల్లలహోదా జట్టలు. యితరమైన అలంకరణలు చేయడానికి చక్కాంటే యిక కొండలికి మంచిజట్టలు తెట్టించడం ఎలా సాధ్యం! చేసుకున్నవి కూడా మసితోనిండి ఉంటాయి!.

రానురాను కొండలు కూరగాయలతో బయటకు వెళ్ళినప్పుడంతా రంగారావు యింటికొచ్చి భార్యను తిట్టడం మొదలు పెట్టాడు. "వాడికెందుకు పంపావ్? నా బావమరిది అలా చదువు సంధ్యలేకుండా పకీరు వెధవలా తిరుగుతున్నాడంటే ఎంత తలవంపు! నీ అయ్య ఏ మిల్కుకోయినా యీ శని మాత్రం అంటకట్టాడు!" అంటూ రోజంతా సాధిస్తూనే ఉండేవాడు రంగారావు

రంగడు రంగారావు అయ్యాక పన్నాపోడు క్రిస్టియన్ అయిపోయాడు అదివారంరోజు పర్చిన్ ట్రిమ్‌గా తయారయి బక్కగా చర్చికి వెళ్ళటంమొదలు పెట్టాడు "రంగారావు" ఏమిటి-అంటే ముందుమేటు కావలం అపేరే ఉంచుకున్నా అనేవాడు. కాని అసలు కారణం రంగారావు సర్టిఫికెట్లలోపేర్లు ఏవీ మార్చలేదు, ఇలాగే ఉంటే సర్కిల్ ప్రమోషన్ రావచ్చుఅని! పిల్లల్నికూడా మిషన్ స్కూల్లోనే చేర్పించాడు. ఏదైనా హరిజనుల కేసువస్తే ఈరి పెద్దలముందు "యీ మాల వెధలతో పడలేమండీ! వట్టి బూర్జ్వా! అసలు మన దేశం యీ దరిద్రులవల్లే మునుకుపోకుండా వెనకే ఉంటోంది!" అనేవాడు విరగబడి నవ్వుతూ. బూర్జ్వా,రాస్కెల్స్ లాంటి ఇంగ్లీషు తిట్లుకూడా. ఇంగ్లీషు తెలుగు స్వయంబోధిని తెప్పించుకొని రాత్రిళ్ళు తమ వదిని పెళ్ళానికి కూడా నేర్పాడు రంగడు-అరమీన్-రంగారావు.

రంగారావు పెద్దబిడ్డకు యిరవైఏళ్ళొచ్చాయి. కొండలికి ముప్పయిఏళ్ళొచ్చాయి రంగారావుకన్న పెద్ద బిడ్డ బి.ఎ. పాసయినవుడు పనమైన పార్టీ ప్రముఖుల్ని కీర్తిబిడ్డల్ని పిలిచింపజ్జాడు. ప్రార్థనలు చేయించాడు. తరువాత యం. ఎ. సీటు కోసం ఎన్నిప్రయత్నాలు చేయాలో అన్నీ చేసాడు. పరిస్థితులు విద్యావిధానంలో కూడా చాలా మార్పులుతెచ్చాయి.తరవిస్తిని బి.ఎ మార్కులు చేయించి పాసుచేసినట్లుగాలేదు. "పైన" "సీటు" "యాంయం" ఏదైనా తిన్నోట్లు, చివరకు తన ఉద్యోగానికి ఎసరు వచ్చేట్లు ఉంది.

ఈ ప్రయత్నాలు యీ తాపత్రయం చూసాకనే కొండలికి తన బ్రతుకేమిటి- తన భవిష్యత్తుఏమిటి! అన్న జిజ్ఞాసయలు దేరింది. తనగాని తన బావగాని ఉన్నపుటుంబం నుండి రాలేదు. వెనకేదైనా మడిచెక్కగాని తలదాచుకునేంతుకూడా జగాగానలేవు.

రంగారావు రంగడుగా ఉన్నప్పుడే తన సంగతి ఆలోచిస్తే ఎంతబాగుండేది. కనీసం కొండలికైనా తన భవిష్యత్తును గురించైన యీ ఆలోచన వచ్చిఉంటేయీ రోజు తాను ఒక ప్రశ్నకుగురుగా మిగిలి ఉండేవాడుకాదు. ఎన్నాళ్ళిలా పెంపుగడిలో పంటచేస్తూ 'బా' లు తయారుచేస్తూ మగ్గిపోవడం! బయటకువెళ్ళితే పెద్దమోసి! యింట్లో వండించుకోవాడికి, తన వయస్సును శక్తిని వినియోగించుకున్నందుకు- నామోసి లేదు, తన భవిష్యత్తు సుతన సూరేశ్వరప్రభుకును, పాడుచేసినందుకు వారికి సిగ్గుబజ్జ కెందులేవు.అయినా పుట్టినకులాన్ని కులధర్మాన్ని కాదని, నిర

(మిగతా నవ పేజీలో)

# అహల్యాసంక్రందనములో కథా చమత్కృతి

దక్షిణాంధ్ర దేశమును మధుర, తంజావూరు రాజధానులుగా చోళ పాండ్య రాజ్యాలను పరిపాలించిన వారు నాయక రాజులు. విజయనగరం పీఠంపైన యిదమున తెలుగు భాషనుగాని తెలుగు కవులనుగాని ఆదరించు రాజులు లేకపోవడం వల్ల లలిత కళలకు గొప్పముప్పుయేర్పడినది. అట్టి సమయాన ఎక్కడనో నాయక రాజులు తెలుగు కవిపండితులను చేరదీసి ఆదరించి, వారిచేత కావ్యములను వ్రాయించి, అంకితము గొనుట మరవ పోవుట. వారు సాహిత్యానికి పట్టుకొమ్మలై కవులను పోషించుటలను తెలుగు సాహిత్యము, కనులు పునర్నవీన మల్లె పూలు పూసినవి. నాయక రాజులలో కొందరు సంస్కృతాంధ్రములందు గొప్ప పండితులే కావ్యరచనలు చేసిన వారుకూడ లేకపోలేదు. వారిలో రఘునాథ నాయకుడు అనుకృష్ణరాయలకు చెప్పులలో సతీశయోగ్యుడే కాలేదు. విజయనగర రాజుల కాలంనాడు వెలిసిన కావ్యాలు నవరసాలందాన భోగమైన సానల దీసిన జాతి రత్నాలైనవి. మరి నాయక రాజుల కాలంలో మలచిన కావ్యాలు మధుర శృంగార రసబంధురాలై, తెనుగుమడి రావు సొంపు ఫలను సంతరించుకొన్న వని విమర్శకులు గుర్తించిరి. వారి యాసాన కవిగ్రామణులలో చేయి తిరిగిన వెంకటకవి తర్వాత యెన్నుదగినవాడు సముఖం వేంకటకృష్ణప్ప నాయకుడొకడు.

ఈ కవినంద్రుడు విజయరంగ రాయనాడు సామంతుడని అతని వదనకైమసి భారతమువల్ల తెలియుచున్నది. ఈతని పద్నకృతి అహల్యాసంక్రందనము కైమసి భారతమువలెతన యేలికకు అంకితమొనర్చి పోవుటను గల కారణాలు స్పష్టంగా తెలియుటలేదు. దాని ఈ కృతి నిర్మాణము జరిగినప్పుడు రాజు జీవించియుండక పోవచ్చునని విమర్శకులు తలంచుచున్నారు.

కృష్ణప్ప కావ్యరచన చేయుటలో ప్రత్యేక శ్రద్ధనుచూపినట్లు తెలియుచున్నది అనాడు వెలిసిన మధురకృంగార కావ్యాలలో ఏకచువిలాసము, తారాశశాంకము మొదలగు కృతులకు దీటుగా నిలుచుచున్నది ఈ కవి తన ప్రబంధమును వ్రాయించి, అంకితము గొనుట మరవ పోవుట. చాలు సాహిత్యానికి పట్టుకొమ్మలై కవులను పోషించుటలను తెలుగు సాహిత్యము, కనులు పునర్నవీన మల్లె పూలు పూసినవి. నాయక రాజులలో కొందరు సంస్కృతాంధ్రములందు గొప్ప పండితులే కావ్యరచనలు చేసిన వారుకూడ లేకపోలేదు. వారిలో రఘునాథ నాయకుడు అనుకృష్ణరాయలకు చెప్పులలో సతీశయోగ్యుడే కాలేదు. విజయనగర రాజుల కాలంనాడు వెలిసిన కావ్యాలు నవరసాలందాన భోగమైన సానల దీసిన జాతి రత్నాలైనవి. మరి నాయక రాజుల కాలంలో మలచిన కావ్యాలు మధుర శృంగార రసబంధురాలై, తెనుగుమడి రావు సొంపు ఫలను సంతరించుకొన్న వని విమర్శకులు గుర్తించిరి. వారి యాసాన కవిగ్రామణులలో చేయి తిరిగిన వెంకటకవి తర్వాత యెన్నుదగినవాడు సముఖం వేంకటకృష్ణప్ప నాయకుడొకడు.

ఈ కవినంద్రుడు విజయరంగ రాయనాడు సామంతుడని అతని వదనకైమసి భారతమువల్ల తెలియుచున్నది. ఈతని పద్నకృతి అహల్యాసంక్రందనము కైమసి భారతమువలెతన యేలికకు అంకితమొనర్చి పోవుటను గల కారణాలు స్పష్టంగా తెలియుటలేదు. దాని ఈ కృతి నిర్మాణము జరిగినప్పుడు రాజు జీవించియుండక పోవచ్చునని విమర్శకులు తలంచుచున్నారు.

కృష్ణప్ప కావ్యరచన చేయుటలో ప్రత్యేక శ్రద్ధనుచూపినట్లు తెలియుచున్నది అనాడు వెలిసిన తారాశశాంకము, మొదలగు కృతులకు దీటుగా నిలుచుచున్నది ఈ కవి తన ప్రబంధమును వ్రాయించి, అంకితము గొనుట మరవ పోవుట. చాలు సాహిత్యానికి పట్టుకొమ్మలై కవులను పోషించుటలను తెలుగు సాహిత్యము, కనులు పునర్నవీన మల్లె పూలు పూసినవి. నాయక రాజులలో కొందరు సంస్కృతాంధ్రములందు గొప్ప పండితులే కావ్యరచనలు చేసిన వారుకూడ లేకపోలేదు. వారిలో రఘునాథ నాయకుడు అనుకృష్ణరాయలకు చెప్పులలో సతీశయోగ్యుడే కాలేదు. విజయనగర రాజుల కాలంనాడు వెలిసిన కావ్యాలు నవరసాలందాన భోగమైన సానల దీసిన జాతి రత్నాలైనవి. మరి నాయక రాజుల కాలంలో మలచిన కావ్యాలు మధుర శృంగార రసబంధురాలై, తెనుగుమడి రావు సొంపు ఫలను సంతరించుకొన్న వని విమర్శకులు గుర్తించిరి. వారి యాసాన కవిగ్రామణులలో చేయి తిరిగిన వెంకటకవి తర్వాత యెన్నుదగినవాడు సముఖం వేంకటకృష్ణప్ప నాయకుడొకడు.

ఈ కవినంద్రుడు విజయరంగ రాయనాడు సామంతుడని అతని వదనకైమసి భారతమువల్ల తెలియుచున్నది. ఈతని పద్నకృతి అహల్యాసంక్రందనము కైమసి భారతమువలెతన యేలికకు అంకితమొనర్చి పోవుటను గల కారణాలు స్పష్టంగా తెలియుటలేదు. దాని ఈ కృతి నిర్మాణము జరిగినప్పుడు రాజు జీవించియుండక పోవచ్చునని విమర్శకులు తలంచుచున్నారు.

కృష్ణప్ప కావ్యరచన చేయుటలో ప్రత్యేక శ్రద్ధనుచూపినట్లు తెలియుచున్నది అనాడు వెలిసిన తారాశశాంకము, మొదలగు కృతులకు దీటుగా నిలుచుచున్నది ఈ కవి తన ప్రబంధమును వ్రాయించి, అంకితము గొనుట మరవ పోవుట. చాలు సాహిత్యానికి పట్టుకొమ్మలై కవులను పోషించుటలను తెలుగు సాహిత్యము, కనులు పునర్నవీన మల్లె పూలు పూసినవి. నాయక రాజులలో కొందరు సంస్కృతాంధ్రములందు గొప్ప పండితులే కావ్యరచనలు చేసిన వారుకూడ లేకపోలేదు. వారిలో రఘునాథ నాయకుడు అనుకృష్ణరాయలకు చెప్పులలో సతీశయోగ్యుడే కాలేదు. విజయనగర రాజుల కాలంనాడు వెలిసిన కావ్యాలు నవరసాలందాన భోగమైన సానల దీసిన జాతి రత్నాలైనవి. మరి నాయక రాజుల కాలంలో మలచిన కావ్యాలు మధుర శృంగార రసబంధురాలై, తెనుగుమడి రావు సొంపు ఫలను సంతరించుకొన్న వని విమర్శకులు గుర్తించిరి. వారి యాసాన కవిగ్రామణులలో చేయి తిరిగిన వెంకటకవి తర్వాత యెన్నుదగినవాడు సముఖం వేంకటకృష్ణప్ప నాయకుడొకడు.

## నమశ్శివాయంగారి వేంకటనరసింహులు

దిద్దిన తీరు అతని కవితా వైభవానికి నిదుపుబట్టమై నిలిచినది. ఆయన మలచిన యితివృత్తంలోని చమత్కారములను పరిశీలించుటయే ఈ వ్యాసం యొక్క ఉద్దేశము.

కృష్ణప్ప తనకాలం నాటికే ప్రచురంలో నున్న అహల్యేతివృత్తమును పురాణాల వల్ల తెలిసికొని యుండును. అహల్యా పురాణ ప్రసిద్ధమైన స్త్రీ రత్నము. ఆమె కథ వాల్మీకి రామాయణమున బాలకాండ యందును, ఉత్తర కాండ యందును ఆప్యాయమైనది.అయితే అహల్య పాపము నకు ప్రాయశ్చిత్తము చెప్పబడినది తొలి కథ. ఇంద్ర పామవరిహారమును ఆదేశించునది మరి కథ.

మిథిలాపురమున కేగుచు పట్టణ సమీపాన పాడుపడియున్న ఆశ్రమాన్ని చూచి యడిగిన రామ లక్ష్మణుల ప్రశ్నకు సమాధానమున కౌశికుడు గౌతమాహల్యల వృత్తాంతమును విన్పించును. ఇయ్యది నాల కాండ యందలి కిరా కథన వద్దతి. ఇక ఉత్తర కాండ కథ యిట్లున్నది: ఇంద్రజత్తు చేత బంధీ కృతుడై నయింద్రుని విడిపించి, బ్రహ్మ గౌతమ శాపఫల మనుభవించి తీరక తప్పదని దీనుడై నిలిచిన యింద్రునికి శాపకంచేసి పోవాసి చేస్తాడు. ఇది మరి యొక వద్దతి.

బ్రహ్మాండ పురాణంలో కూడ గౌతమాహల్యల దాంపత్యజీవితం వర్ణింపబడినది అందు కథ యిట్లున్నది: బ్రహ్మ మోహిని రూపమునకు ప్రతిగా అహల్యను సృజిస్తాడు. పిమ్మట ఆమెను గౌతముని సవర్యంకు నియోగిస్తాడు.ఆమె రూపం ఇంద్రాది దేవతలను ఆకర్షించుతుంది. అందు చేత వారామెను భార్యగా పడయగోరుదురు. బ్రహ్మ వారికొక పందెము పెట్టును.అందు గెలిచిన వారెవ్వరికైనను సరే, అహల్య భార్య కాగలదు. ఆ పందెములో భూ ప్రదక్షిణ చేసి, ముందుగా వచ్చిన వారు ఆ యమ్మల మిన్నను పాణి గ్రహణ చేయవచ్చును. భూ ప్రదక్షిణ కోసం దేవేంద్రాదులు పరుగులు తీస్తారు. గౌతమునికి ప్రసవిస్తున్న గోవు కనిపించింది. దానిని చుట్టివస్తే, భూమిని చుట్టినట్లేనని శ్రుతి ప్రమాణాలున్నవి. వెంటనే అతడు గోప్రదక్షిణచేసి, అజాని పన్నిదిని చేరుకొనును. తాను చేసిన పనిని తెలుపుకొనగా నలినగర్యుడు సంతసించెను. అహల్య గౌతముని భార్యయై పోయింది. రొప్పుకొంటువచ్చిన ఇంద్రుడు పాకశాసనుడు సకలదేవసమేతుడై ఆనందక్రీడలిని యున్నాడు. అక్కడ హాజరైన వారిలో దేవతలున్నారు. దిక్పాలురున్నారు. నలకూబరుడూ వారి చక్రపాలురున్నారు. మునులు కూడ నున్నారు. అట్టి వేరోలగానికి యత్యుత్తరలేటులు నిస్తూగా మిమాంసాలి విశ్లేషించేందుకకి "అంశములలచేసి వేలుపులంశలు" నిలుచున్న తీరును కవిపుంగవుడు "కంఠాన్తరమును నిలిపిన కెదువలు" అని వర్ణించినాడు. ఓర్పాటలు తారగ యెయ్యాలంటే సభలో నలబడ్డ రంభాద్యప్సరసలను చేరు చేరున వారి విలాసాలను నర్తించవానికి కవి తన కలాన్ని శృంగారంలో అద్దుకొన్నాడేమో యన్నట్లున్నవి యిట్టులేటుల వర్ణన, వారి యందాలను బండేలుకాక మరియేమోతాడు సభాసదులు. ఆ వెంటనే దేవేంద్రునిచేత నొక ప్రశ్న వేయిస్తాడు సభలోని వారి సుద్దేశ్యిస్తూ" ఇటు వచ్చిన యత్పర గమ్యు రాంధ్రలో నేడుపరాంగి చక్కనిదిః దొప్పుతై విద్యంమేటి! అందుకు సభలోని వారు తలకొక తీరుగా తమ మతి నచ్చిన యత్పర కాంతయే చక్కనిదని జవాబు చెప్పిరి. వచ్చిన సమాధానాలలో నొకరికి నచ్చినది మరియొకరికి నచ్చకపోవుటవలన ముప్పుగాని ముసులలో కోలాహలం, తగవాలు బయల్దేరినవి." జడలు వీడంగ వల్లరిలాచ్చినమలు తారదండకమందలులో పారవైచి, గజిబిజగ పోవసాగినారల ఆఖండలుని యెదుట! రసోత్కర్షకై సన్నివేశమునిట్లు తీర్చిదిద్దుటలో కవి నైపుణ్యం ప్రస్ఫుటమౌతుంది, ఇంద్రుడు వారి నందరినీ ఓదార్చుతాడు. నిజమైన అందగత్తె యెవ్వరా అను ప్రశ్నకు జవాబుమృష్టికర్తనే యడిగికనుగొందామని నాకేశుడు వారి నందరిని వెంట తీసికొని సత్యలోకానికి ప్రయాణమైతాడు. వారితో మవల్నికూడ సత్యలోకంచేర్చి విశ్రాంతి గైకొంటాడు కవి.

సత్యలోక వర్ణనములో ద్వితీయాశ్వాసము అరంభమగును. ఇంద్రాది దేవతలు మునులు, కవులగర్భుని సందర్శించిన మీదట కుశల ప్రశ్నలు వేర్పొనదగినవి. తత్పాత మహేంద్రుడు చతుర్ముఖుని గూర్చి ఇలా వీనుకు సృష్టి చేసిన యనేక విధ ప్రమదా జనంబులోనే మదీరాక్షి చక్కనిది" అంటూ ప్రశ్నిస్తాడు. వెంటనే ప్రశ్నలోని మర్మాన్ని పసిగట్టిన హిరణ్యగర్భుడు నముచిమోదనాదులు ఆశించినట్లు చెప్పగల్గుటలో గొప్ప తనం దేనుంటుందిః "నా మనసునకు సరిపోయిన భామామణి గాన నీ ప్రసంగము లోనన్"— అని బ్రహ్మచెప్పినప్పుడు దేవగణమూ, మునిగణమూ అందరు ఆశ్చర్యంలో నిమగ్నులై పోదురు. త్రిలోక సుందరి అని చెప్పుటకు కావలసిన అవయవ నిర్మాణం ఈ యత్పర లేమలలో

(మిగతా నవ పేజీలో)

# ఖమ్మంజిల్లా సాహితీ చైతన్యం

నీ సీమంతలో చిన్నదైనా. విశిష్టంలో సర్వేసర్వత్ర మిన్నయైనది ఖమ్మం జిల్లా. వ్యావసాయికంగాను,పారిశ్రామికంగాను, వైజ్ఞానికంగాను యిది చైతన్య చక్రపుకేంద్రం ఆంధ్ర తెలంగాణల సంస్కృతి సమ్మేళనానికి నేటువుగా దీపిల్లుతోంది. నాటి నిజాం నిరంకుశ పాలన నుండి ప్రజానీకాన్ని విముక్తం చేసిన మాదపాటి హనుమంతరావు వంటి కాకలు దీరిన రాజకీయ దురంధరులకిది పుట్టినిల్లు. నేటి ఆంధ్రాభ్యుదయానికి అహరహం శ్రమిస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి వెంగళరావు గారికి రాజనీతి పాఠాలనందించిన విహార భూమి. సామాజిక చైతన్యాన్ని సందేశ దీపాలుగ ఇచ్చిన అనేక కవి పండిత ప్రకాండులకిది జన్మభూమిగా వర్ధిల్లి నాటి నుండి నేటి వరకు సాహితీ రంగంలోను నిత్యవర్ధిష్ణువై పరచుకున్న దీ సంధ్రాది మండల సౌభాగ్య మనడం అతిశయోక్తికాదు. 'కొండ యద్దమందు కొంచెమై దోపించు'రీతిగా ఈ జిల్లాలోని సాహితీ చైతన్యాన్ని నాటి నుండి నేటి వరకు స్థాలీపులాకంగా ఈచిన్నవ్యాసంలో ముచ్చటించుకుందాం.

తెలుగు సాహిత్యాన్ని వెలయింపజేసిన ప్రాచీన కవులలో వరాహ పురాణ కర్త హరిభట్టు తానీ పట్టణ వాస్తవ్యుడనని పీఠికలో కంఠోక్తిగ వక్కాణించాడు. ప్రాచీన కవుల దేశ కాలాలనేకం వివాదాస్పదం కనక అంతకన్న యీ పట్టణానికి అత్యాశతో దత్తం చేయదగ్గ కవుల ఉనికి ప్రాచీన కావ్యాలలో గోచరించదు. నేలకొండపల్లి వాస్తవ్యుడై తన జన్మ రామనామస్మరణలో పరితార్థం చేసుకున్న గోవన్న ఈ జిల్లాలో ద్వితీయుడయిన కవిగా సంభావించుకోవచ్చును. ఈ నాటి భద్రాచల పుణ్యక్షేత్రం యావద్భారత దేశ ప్రసిద్ధమై దీపిస్తున్నదంటే రామదాసు కమనీయ హృదయారామం నుండి వెల్వడిన కవితా కుసుమాల సౌరభం ప్రధాన కారణమని చెప్పకతప్పదు.

నైజాం నిరంకుశపాలనా దినాలలో, ఆంధ్రోద్యమ సంరంభాలలో తమ గళం విప్పి సంస్కృతీ పునరుజ్జీవన కవిత లల్లినకవిపుంగవులు జిల్లాలో అసంఖ్యాకం, వారిలో మున్నెన్నదగిన మహాకవులు కళ్ళ ప్రపూర్ణదాశరథి కృష్ణమాచార్యులుమరికొద్ది రోజుల్లో యేబది వసంతాలు తమ జీవితంలో నింపుకోబోతున్న కవితా పయోనిధి దాశరథి అభినవ ఖమ్మల పట్టణం కావడం యీ ప్రాంతపు రస హృదయులకు పీయూషం.వసంతకాలపు కోయిలమై తమ కవితా వాణిని దశదిశల ప్రతిధ్వనింపజేసిన ఈ మహా కవిని గూర్చి నాదోటి అల్పమతి ఎక్కువ వ్రాయడం "జగమెరిగిన బ్రాహ్మణునకు జంధ్యమేల" యన్నట్లుంటుంది.

తన వృత్తి పోతనవృత్తిగా, హాలాన్ని కలాన్ని గూడి చేబట్టి నాటి నుండి నేటి వరకు కవితా వ్యవసాయ రంగంలో ముమ్మరుగు ఎంబలు ఎంతిస్తున్న మరొక మహాకవి శ్రీ రావెళ్ళ వెంకట్రామారావు గారు. ఈ అనలతల్ల సందాత అభ్యుదయ కవితా విపంచిగ అస్వాదుల హృదయాలలో నిలచి వుండటమే గాకుండ. ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలకు పూర్వ రంగాలుగా యేర్పరచబడిన వరంగల్లు ప్రాంతీయ సభలలో సత్కార సన్మానాలు పొందడం ఈయన బహుకానీన, బహుముఖీన సారస్వత సేవలకు ఆంధ్ర ప్రజలందించిన అందిమైన నివాళి.

మధుర మనోహరమైన ఉర్దూ భాషలో మతి చతురస్రమైన కవితల సృజించి మధుసూదనరావు, రావెళ్ళ, కవితాజగద్భారతి మంజు, కౌముది వంటి ప్రముఖుల ముఖ సన్నిధానాలపై ఈసంధాలు సర్వత్రా ముఖాభివృద్ధిని పొందుతూ ఖమ్మం జిల్లా సాహితీ రథం ప్రగతి పథాన సాగిపోతోంది.

ఆధునిక తెలుగు సాహిత్యంలో నవల కథానిక, వచన కవిత తక్కిన సాహితీ ప్రక్రియలను దాదాపుగా త్రోసిరాజని పట్టం కట్టుకున్నవీనాళు. ఆయా రంగాల్లో కృషిగావిస్తున్న నేటిమేటి ప్రముఖులను ప్రక్రియాపరంగా పరిచయం చేసుకుందాం కథారచనల్లో కాకలుదీరిన ప్రముఖులలో శ్రీ రావులపాటి సీతారామరావు, శ్రీ పాలకుగు వెంకటేశ్వరరావు,శ్రీయజ్ఞం వంద్రశేఖరం, శ్రీ ఉన్నవ మదనమోహనరావు గారు గణనీయులు. వచన కవితా విశారదులుగ ప్రశస్తులైన 'ప్రత్యూష', 'వేదనన', 'ఆతశ్రీ', 'ది లా వల్', 'రాంకిషోర్, భారతి, రంగారావ్యులు, వక్కలగడ్డ రాజు ఇందిరాదేవి. గోపాలరావు, తారక, దుపాటి సంపత్కుమారాచార్య- ఇత్యాదులనేకు లీజిల్లాకు మాణిక్య హారాలుగ రూపొందివున్నారు.

సాహిత్య ప్రక్రియలలో విమర్శనా రంగం నికహో వీలం. అరంగంలో సానలు దీరిన మణులు ఈజిల్లాలో నర్. శ్రీరామ కృష్ణ రామాయణం, నల్లబెల్లి రంగయ్య. పానయ్యచౌదరి, చూడామణి, సుమంత్ర కె.వి.కె. రావు, పుల్లాభట్ల వెంకటేశ్వర్లు కె.వి.ఎల్. నరసింహారావు, డాక్టర్ రాదా కృష్ణమూర్తి వంటివారు తమ సహృదయ వైశారద్యంతో సాహిత్యావకాశాన్ని ప్రపంచీకరిస్తూ సామాన్యులను సాహితీ ప్రియుంభావుకులుగా తీర్చిదిద్దుతున్నారు. అందువలంబనంగా ఈ నగరంలో వెలకొన్న ప్రాచీన గ్రంథాలయం విజ్ఞాన నిధి తనం, వరక సంపద భవనం, ఇత్యాదులలరుతున్నాయి.

నా యీ విహంగావలోకనంలో, నాకు తోచని ఎందరో సాహితీ సుప్రతులీజిల్లాలో ఉండవచ్చు. వారందరు ఖమ్మం జిల్లాను సాహిత్య పటంలో ప్రముఖస్థానం గలిగించేయటకు పదింబడిగ కృషి చేస్తున్నవారే. గత సంవత్సరం శ్రీ బెజవాడ గోపాలరెడ్డి శ్రీ దాశరథి, శ్రీ పురిపండా అప్పలస్వామి శ్రీశ్రీ, పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి వంటి ప్రముఖ సాహిత్య రథసారథులు ఈ జిల్లా సాహిత్య సంఘాల్లో తమ నందీ కాలనిచ్చి యువరచయితలకు ప్రోత్సహనగలిగినారు, ఖమ్మం జిల్లాలో యింతా సాహిత్య కృషి గావిస్తున్న "ఎందరో మహానుభావులు, అందరికీ వందనాలు" వారందరి కృషి ఫలితమే ఖమ్మం జిల్లా కాదు, మహాకవి అన్నట్లు "నేను సైతం ప్రపంచాగ్నికి సమిదనొక్కటి అహుతిచ్చా నన్న రీతిగా సాహిత్యాభ్యుదయయజ్ఞానికి కాక వేదమంత్రం అయింది.

"మిత్రో జనస్ చేతయతే"

— వేద బుక్కు.

## "సంచంద్ర"

ఖమ్మం జిల్లా తెలంగాణ భూమిని రమ్య హర్మ్యగాణంగా తీర్చిదిద్దుతున్న మహాకవులు శ్రీ హీరాలాల్ మోరియా (మాజీ శాసన సభ్యుడు) శ్రీ సికిందర్ మోహసిన్ వంటి వారికి కర్మ భూమి యిది. సంప్రదాయ రీతిని, కవితాసీతిని తనలో జీర్ణం చేసుకొని నవ్యసాధియ దివ్యకావ్యాల వెలయించి ఇటీవలనే పరమ పదించిన మలొక మహాకవి శ్రీ బెల్లంకొండ చంద్రమౌళీశ్వరశాస్త్రిగారు పరమశివుని సమాధిగరగాన్ని తనలో నుంచుకొని కవితా రసామృతాన్ని వంచిపెట్టి రాజ,శేఖరుని విమర్శకోక్తి.

"గుణ దోషా బుధో గృహ్ణాన్విందుక్ష్వేవ దానివేశ్వరః
శిరసా ధ్లాఘతే పూర్వమ్ పరమ్ కంఠే నియచ్ఛతి"

కి ప్రతీకలుగ నిలచిన మహాకవి వీరు ప్రాచీనార్వాచీన కవితా రీతులను తనలో జీర్ణం చేసుకొని. చక్కని. చిక్కని సాహితీ పారో హిత్యం నెరపుతున్న నేటి ఉస్మానియా విశ్వవిద్యాలయవాచ్యులు శ్రీ మాదిరాజు రంగారావుగారు ఖమ్మం ప్రాంతం సమర్పించిన మలొక మహాకవి శిరోభాగులు.

సాహిత్యం పరిణామశీల మైనట్టిది, కాలంతోపాటుసాహిత్య ప్రస్థానాల్లో వచ్చిన మార్పులు, చేర్పులు చేతనావరిమైన యీజిల్లాలోగూడా గోచరించింది. తత్ఫలితంగా జిల్లా రచయితల సంఘం, అభ్యుదయ రచయితల సంఘం విప్లవ రచయితల సంఘం, యువజ్యోతి సంఘాలవంటి వెన్నోయేర్పడి జిల్లా సాహితీ జ్వాలను కాష్ఠతోరణాలలో ప్రజ్వరిల్లజేస్తున్నాయి. అవేశాన్ని తగ్గించుకొని, ఆలోచనను రేకెత్తించే ప్రజా కవితల సృష్టిస్తున్న నవయువతీ యువకులేకులకీ సంఘాలు ఆధారా దేయాలవుతున్నాయి. సాహిత్య ఆకాడమీ సభ్యులు జిల్లాలో ప్రముఖ రచయిత అయిన శ్రీ కొలిపాక రామయ్య, కవి పండితులు శ్రీ తాళ్ళపల్లి మంజు, కౌముది వంట

# అహల్యా సంక్రందనము

(3వ పేజీ తరువాయి)

కానరాదని కమలాసనుడు బృందారకులలో చెప్పిన సందర్భంలో కవి వర్ణించిన యంగాంగ వర్ణన సహజాపాత రమణీయమై ఒప్పునది. ముద్దులాలను తన కిరువొంగున ముడి పెట్టుకొని ముద్దులాడి అంగములిట్టుంచి పలికెను :

"కన్నులైతేనేమా కన్న పిన్నవి గాని
మించు చిన్నులు గ్రుమ్మరింప వలదె
నున్నులైతేనేమా: నిరుగుల హ్యాయాను
సంపూర్ణ వలపు పుట్టింప వలదె?

"కాంతమై నంతనరిమేమ నిష్కాసు
మైన
మౌని వర్తనైని మరుమిబంధాలు గాని
జేయవలదే? యిటువంటి చిన్న దాని

* * *

ముజ్జగంబులలో గాని" అంటూ రేవ లోకపు వారకాంతల యందాలను గురించి వర్ణించి. ఇటువాన్నుచు ఒక క్రొత్త సృష్టిని గావింపుచునని వరుసగా పలుకుతారు. ఆ క్రొత్త రూపు పుట్టి అందాలను చందించింపో గాని మన కృష్ణప్ప రచనల్లో మాత్రం అహల్య మొట్టల మట్టుమై నిలిచింది.

"కుదురై యొప్పులకుప్పయై తనువునం
గోరంత యొప్పంబులో
నిదియై నొప్పని జప్పనంబు గలదై
నిర్దంపు టాయ్యారియై
మదనోజ్జేపితయై గరాగరికయై మాటే
కృపుం బొమ్మయో మదిరాక్షి"

—కవి ఆ సుందరి వర్ణనలో నలతి యలతి పదాలతో ద్రాక్షా పాకపు రుచులను చవి చూపినాడు పాఠకులకు. "ఆ పనికా జనతాతీతయిన" యైనప్పటికి నీతామహుడు-అహల్య అను నామకరణం చేస్తాడు. ఆ దంతిగమన తారుణ్య లావణ్యాలు సృష్టి కర్తకే విస్మయ ప్రభావములు కల్గించినవట! అమెను చూచి అప్సరలు తలవంచుకొనుటలో సందేహము లేదు. కవికిగల యౌర్వు,నేర్పు సంతయు ఈ మోహనాంగి యంగాంగ వర్ణన సందర్భమున ప్రదర్శించి 19 పద్యాలలో మధుర శృంగారాన్ని పోషించి, పాఠకుల నయ్యాల నూపినాడు. ఆమె అందానికి దేవతలు విస్మితులైరి. మహేంద్రుడు పడుచు గొనెను. పరస్పరావలోకనంలో నింద్రునికి అహల్యకు మధ్య అనురాగం చిగురు తొడుగుతోంది. తనకు అర్హిస్తా తెమోనని శచీపతి బ్రహ్మను యెంతగానో పొగడుట ఔచిత్య శోభితమైనది. "వన రుహ గర్భ! మీ మహిమ వర్ణన సేయ సమర్థుండె! యద్భుతం బనుపమ మక్షి భాగ్య వలమై తగు సృష్టి యొనర్చి తీవు" అన్న యింద్రుడు ఆ పెంటనే "వక్కడ నాల తువ్వయగు దక్కెర బొమ్మను సృష్టి చేయుటే యొక్కువ కాదు" అని బ్రహ్మకు సలహానిస్తూ "దీని పదికింపగు నాదుని నిర్జయించుటే గొప్పతనం" అని హెచ్చరిస్తాడు. నేరుగా తనకిమ్మనుటలో సమంజసము కానరాదు. అది గుర్తించిన కవి కాబట్టి ఈ సందర్భమున యింద్రుని చేత లోక మర్యాదలను పాటింప జేస్తాడు. అయితే చిట్ట చివరకు "తక్కొడు లెవ్వరు గలరు. తన్నికి నేనొకరుండ దక్కగిన్" అని తన యుత్కంఠను వెల్లడి చేస్తాడు. కాని తమలానను దాతని కోరికను త్రోసి పుచ్చి, మునులలో నెక్కిరుడైన గౌతముని సర్వస్వలైన అహల్యను నియోగించుట, దేవేంద్రుడు నిరాశ తెందుట క్రమంగా జరిగినవి. చేయునది లేక విన్నుడై దేవరాజు అమరావతికి చేరుకొనును'

ఇక్కడి నుండి అహల్యా సంక్రందనుల వియోగ శృంగారం వర్ణింపబడినది కుని బాలికలలో సహల్య పేనపిహారం లమ్యంగా వర్ణితమైనది. గాత తపమునకు వెచ్చిన పితామహుడు అహల్యను గౌతమునికిచ్చి. పెళ్ళి చేస్తాడు. కాని ఇన్ను మలందు నింద్రు గుణశాంపనమల్ ఏను సాదరంబుగా. విన్న కొద్ది జవరాలికి సంక్రందనునిపై విరాళి హెచ్చ బొడి గంది.

"వేళ యెరింగి కూడి రతిభేదములన్
దనియంచు యుల్గినన్
బాలిని బుజ్జగించి, రస భావములన్
గరగించు నాయకుం
డేల యదృష్ట హీనలగు నింతులకున్
లభియింపంబె"

—అని దాంపత్య జీవితంపట్ల సుఖ గ్నౌరుగని అహల్యతన అదృష్టమునే నిందించుకొనుటలో జాలిగుండె వ్యక్త మౌతుంది. తాపమునకు ఓర్వని అమర పల్లభుడు సేతంయడపదడపగౌతమాశ్రమ మునకి రాకపోకలు సాగిస్తాడు. వారిరువురి యేకాంత సంభాషణా సందర్భమును పురస్కరించుకొని కవి మన్మథవన చమత్కారం అమోఘమైనదని పేరుగ చెప్ప నవసరంలేదు. చూడండి

"ఇం- ఎవరది యింటిలోపల?
అ- అదెవ్వడు?
ఇం- శక్రుడ
అ- చెల్లె! మీరలా? యిపలికిరందు.
ఇం- నీదు మగడెక్కడ?
అ- మూలవదార్థమేగె"

కవి భావగాంభీర్యంలోవృత్తులు మైత్రని సంభాషణకు దెవులై నాటకీయతను తలపించుటలో కవి చూపిన ప్రతిభ అప్రతిమానమైనదని చెప్పుటలో అవంతియుఅతిశయోక్తి కానరాదు.

గౌత్రారి రాయబారిగా యోగిని వచ్చి అహల్యతో సురరాజు విరహమును విపరించుటతో మూడవ యాళ్ళాసము ఆరంభమైనది. యోగిని దేవేంద్రుని కోరికను జవ్వనితో చెప్పిన సందర్భము సహజ గాంభీర్యమును సంతరించుకొన్నది.

"యమవరుడాడు లెవ్వని కటాక్ష
మపేక్ష యొనర్చ రాయుం
గ్రమలు యదీయ రూపగుణకర్మము
లెన్నుము వంచి వైకరిన్
హేమకర సోదరీ రమణుడెవ్వరు వాకిటి
కాచ్చుకర్తియా
యమరవరుండె కోరే! నిను సంగన
నీతగు భాగ్యమెట్టిదో!!"

కేవాలు, యమవరుడాడులు ఎవ్వని గుణ గణాలను వేనోళ్ళ కొనియాడుచున్నారో అట్టి అమర వల్లభుడు అహల్యను కోరుట అదృష్ట ఫలమని అహల్య హృదయంలో అనురాగాన్ని పురికొల్పుతోంది. అయినా ఆ మాటలకు మొదట కోపమే కల్గింది అహల్యకు. కాని వెంటనే పుచ్చుపార్ల ప్రశంసంలో "చంద్ర కిరణమ్ము నోకిన చంద్ర కాంతమనగ పదియారు కళల జుమ్మరి కరంగ" వెన్నవలె ఆమె మనసు కరిగిపోతుంది. ఏమనున్న-నీ ప్రక్కనే యున్నదాన నని భావమునన్ దెనరూనబల్కవే"-అని తన ప్రేమ హృదయాన్ని విప్పిచెబుతోంది యోగినికి.ఆ సందేశంలోని పారవశ్యపు చిత్రణ పతితలను పరవశం చేస్తోంది.

అంతలో సందకార వర్ణన "పవన నిదాఘతాపముల దూన్పుటనామము సంము హెయునన్ గదిపె మహోపకారములు" అంటంత యుండుకొన్నవి. తారచోరులకిది సరవకాశం. సురరాజు తారుదె గౌతమ శ్రాణికి చేరుతాడు. బటిరంలో గౌతము డున్నంతకాలం అమరసిద్ధుడు అహల్యను సమీపించలేకు గదా! అందుకని నిరపాయమైన యొక యుపాయంబును ఆలోచిస్తాడు.

"కోడిగవుగంతు యూంన కోడివజ్రి
కోడియైకూసె కొక్కురుకోయటంబు"
ఇంద్రుని కోడికూతను కవి శ్లేష చమత్కారపు గారడిలో మనల్ని ఉత్తేజపరుస్తాడు. కోడి కూతతో మేల్కొన్న గౌతముడు గంగను చేరును. లోలోన మరిసి పోతూ మారువేషంలో ఇంద్రుడు అహల్య ప్రక్కన చేరును. చేరినవాడు-

"కావ్య! యొక పుంజు తన పెంటి
కోడి వలచి కూసెనా కది వేకుపట్కోడి
గాదు" అని తన కపట నాటకమును

బయల్పరచి. ప్రాద్దు పొడువంగ దద్దయు ప్రొద్దు గలదు. ముద్దుగా శయ్యకరు దెమ్మి ముద్దుగుమ్మ"-అని ప్రియురాలని రతికేళి రాయ తం చేస్తాడు. తగునాటు వలె బలవ్రగ మగనాలను నేను. అని శ్రీ సహజమైన తన వైముఖ్యాన్ని ప్రదర్శించ బోవును. కాని వచ్చిన వాడు మదనాసల సంతప్త హృదయుడు. ఊరకే విడిచి పుచ్చగలడా? మన కపికలం మాత్రం ఊరకుండునా : ఈసందర్భంలో వర్ణించిన శృంగారం సభ్యతా దూరమైన దని విమర్శకులు తలంతుడు. కావచ్చును అయితే సన్నివేశమునకు తనగి వర్ణన యుండుట యొక దోషమా? అయినప్పటికిని కవికొంచెం అతిగా వర్ణించుట అసభ్యమనిపించుకొంటుందేమో! ఇంద్రునికి ఆంక్షలు, ఆసలు పెడుతోంది. మగువ సరేనని తల యూపినాడు. ఇదుపురు పడక టింట అంగజ కేళిలో మేనులు మరచి పోతారు. ఆ పెనుగులాటలో. మిగుల జెదరిన యలకల పెయి పులకల తెలకు లరయుచు జిలుకల కొల్కిన. కేళి మందిరం నుండి బయటపడుతోంది. అయినప్పటికిని మదనుడు విడువడాయెను. పరస్పరాలింగనములు. నీమకోలు-మొదలగు సన్నివేశాలలో కవి యావేశం ద్యోతకమౌతోంది. ఆశ్రమం నుండి వెడలిపోవుచున్న శుక్రుని గాంచిన గౌతముడు ఆగ్రహంతో ప్రచండమాత్రాండు డైనాడు..... ఓరీ:యాఖండల! కండ గెట్టుమున గడ్గాన లేక మదీయ కాంతనుద్దరంతన నాదుపేషిమున చద్దలు బొందితి నట్లు గాన నీవలంగ పడీదువై తెరుగు" అని శపిస్తాడు.

అయ్యో! ఈ మోరశాపానికి కవిచిత్రం కలంలేదు; జాలిగుండె కాదేమో! ఔను. స్వకపోల కల్పనలో కవికి పట్టుదల చెందు కాదో! కాదో అన్న కవుల మాటిరిగానే శచీపతికి మేషాండము లతికించి. కాపాడి యుండక పోయెడి వాడా?

మరుక్షణమే భార్యను వీలుస్తాడు. అహల్యమోని చెంగట నీళ్ళ చెంబుతో నిలుచుంటుంది. కన్నులవెంట నిప్పులు రాలుతున్నవి గౌతమునికి." యెంతటి జ్ఞంతవే: బలరాతిని గోరి కూడితివి రాతిరి జామున గావునన్ బలా!రాతి శరీరమందు మని రాజమువిన్" శపిస్తాడు. ఇక్కడ మునియాగ్రహమును ప్రదర్శించుటకై యెత్తుకొన్న వృత్తులువీర రసస్ఫోరకములై విలసిల్లినవి.

భార్య గౌతముని పాదాల బడి శాప పర్యవసానం మాత్రం ప్రసాదించు మంటూ ప్రార్థించుతోంది. కాకుని వెంట వచ్చిన రాముని పాదరేణువుల స్పర్శతో నీ శాపం తీరుతుంది, అని శాపావసానం తెలియ జేస్తాడు గౌతముడు. కాలం గడచి పోయింది. రాముడు విడిలికై గౌతమాశ్రమం గుండా పోవు చుండును. అహల్యకు శాప విమోచనం జరుగుతుంది. గౌతముడు శ్రీరాముని కొనియాడును. అతనీని వీడ్కొలిపి గౌతముడుఅహల్యతో తిరిగి దాంపత్య జీవితమును ప్రారంభిస్తాడు. దీనితో కథ సుఖాంత మౌతోంది.

ఈ విధముగా కదను రసోత్తరముగా మలచి, కావ్యమును శృంగార ప్రధానంగా సంతరించిన సుముఖం వేంకటకృష్ణప్ప నాయకుని అపూర్వ కళా చమత్కృతి సరస జన స్తుతనీయమగుచున్నది.

# గిరిజనులకు భూవసతి

గిరిజనులు అత్యధికంగా నివసించే ప్రాంతాలలో భూముల పరాధీనానికి సంబంధించిన సమస్యలను శీఘ్రంగాపరిష్కరించడం నేటి అవసరమనిపిం. దేశంలో అనేకప్రాంతాలలో అమలులోఉన్న కౌలు చట్టాలలో గిరిజనుల భూములు గిరిజనేతరుల స్వాధీనం కావడాన్ని అమలు చేసేందుకు కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. అయితే, ఆచరణలో మాత్రం ఈ నిబంధనలు అనుకొన్నంత కట్టుదిట్టంగా ఉపయోగపడడంలేదు.

గిరిజనులభూముల పరాధీనానికి సంబంధించిన లావాదేవీలు చాలావరకు చట్టపరిధికి వెలుపల జరుగుతున్నాయి. ఎందుకంటే ఇలాంటి లావాదేవీలు అమ్మకాల రూపంలో జరగడంలేదు. వడ్డీవ్యాపారులకు అప్పుపడ్డ గిరిజనులు ఆ అప్పు తీర్చలేక వడ్డీ వ్యాపారుల యుక్తులకు బలవుతున్నారు. వడ్డీ వ్యాపారులు గిరిజనుల భూములను తనఖా పెట్టుకొంటున్నారు. అయితే ఈ లావాదేవీలను కాగితంపైన చూపడంలేదు. గిరిజనుల భూములను వడ్డీ వ్యాపారులే సాగుచేసుకోవడమో లేక, గిరిజనులచేతనే సాగు చేయించుకొని పరిణాలను అనుభవించడమో జరుగుతున్నది. ఈ విధంగా గిరిజనుల భూములను గిరిజనేతరులు స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నది.

గిరిజనులపరిస్థితి మెరుగుపరచడానికి ఇటీవల అతిముఖ్యమైన చర్యలు కొన్ని తీసుకోవడం జరిగింది. వీరు చెల్లించవలసిన అప్పులపై మారిటోరియం పెడించారు. గిరిజనుల భూములను ఇతరులు పొందకుండా చట్టపరంగా మరింత కఠినమైన చర్యలు తీసుకొంటున్నారు. సమాజంలోఅట్టడుగునఉన్న గిరిజనుల ప్రయోజనాల పరిరక్షణకు ఈచర్యలు ఉపయోగపడగలవని ఆశిస్తున్నారు.

అయితే, వీరిభూముల పరాధీనంపై చట్టపరమైన ఆంక్షలు విధించి, వీరికి తిరిగి వారిభూములు లభించేలా చూచినంతమాత్రాన ఈ సమస్య పరిష్కారం అవుతుందని అనుకోకూడదు. ఇంతదాకా వడ్డీ వ్యాపారులపై ఆధారపడివున్న ఈ గిరిజనులకు ఇకముందు ఆర్థికపరిపోషణలేకుండా చూడడం ముఖ్యం.

## క్రొత్త చట్టాలు

గిరిజనులభూముల పరాధీనాన్ని నిరోధించే పాతచట్టాలలోని లొసుగులను తొలగించి, వాటిని మరింత సంప్రదాయంగా అమలుపరచవలసిన అవసరాన్ని పూర్తిగా గుర్తించడం జరిగింది. గిరిజనులసంఖ్య ఎక్కువగాఉన్న రాష్ట్రాలలో ఆయారాష్ట్ర ప్రభుత్వాలు క్రొత్తగా చట్టసంబంధమైన కొన్నిచర్యలు తీసుకొన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంబంధమై తీసుకొన్నచర్యలను ముందుగావరిశీలిద్దాం. 1951లో అమలులోకివచ్చిన ఒక నిబంధన షెడ్యూలు ప్రాంతాలలో గిరిజనేతరులకు గిరిజనులభూముల అమ్మకాలను నిషేధించింది. గిరిజనేతరులు చట్టవ్యతిరేకంగా గిరిజనుల భూములను స్వాధీనం చేసుకొన్న సందర్భాలలో ఆ భూములనుండి గిరిజనేతరులను ఖాళీ చేయించడానికిమాత్రం ఈ నిబంధన వీలు కల్పించింది.

గిరిజనులకు న్యాయమైన పరిహారాలు లేకుండా తమ స్థిరాస్తులను అమ్మడానికి ఎవరైనా నిరాకరిస్తే, ప్రభుత్వం ఆ ఆస్తులను స్వాధీనపరచుకొని బహిరంగ వేలంద్వారా నిర్ణయించబడ్డ మేరకు నష్టపరిహారం చెల్లించడానికి ఈ నిబంధన వీలు కల్పించింది.

గిరిజన ప్రాంతాలలోని వ్యక్తి ఎవరైనా అతను షెడ్యూలు తెగలకు చెందినవాడైనా కాకపోయినాసరే తనభూమిని స్వాధీనం చెయ్యకుండానే భూమి అనుభవాన్ని లీజుకో, ఏ వ్యవసాయ సంఘానికోగాని, వాణిజ్యసంస్థకుగాని, రాష్ట్రప్రభుత్వమో లేదా ఏదైనా ఇతర ఏ పరిపతి సంస్థకు గాని, తనకు పెట్టడానికి వీలుగా ఈ నిబంధనను సవరించారు. ఇందువల్ల గిరిజనులు తమ తక్షణావసరాలకోసం వడ్డీ వ్యాపారులపై ఆధారపడవలసిన అవసరంగానీ, వారికితమ భూములను స్వాధీనం చెయ్యవలసిన అవసరంగానీ ఉండదు. ఈవిధంగా అప్పు తీసుకొన్న గిరిజనుడెవరైనా అప్పులు తీర్చలేకపోతే, ఆభూమిని గిరిజనులు. లేక షెడ్యూల్డు తెగలవారు అధికసంఖ్యలో ఉన్న సహకార సంఘాలుగానీ మాత్రమే అమ్మడం జరుగుతుంది.

తెలంగాణ్రాష్ట్రంలోనూ ఈ విషయమై గట్టిచర్యలు తీసుకొన్నారు. కేరళ రాష్ట్రంలోనైతే ఇటీవలఒక చట్టము అమలులోనుంది. ఈ చట్టం ప్రకారం 1960 జనవరి 1వ తేదీనుంచి ఈ క్రింద అమలులోనివచ్చే తేదీనాటి షెడ్యూలు తెగవారు ఈ తెగలకుచెందనివారికి అమ్మిన స్థిరాస్తులకు సంబంధించిన లావాదేవీలన్నీ చెల్లవు. ఫిపిన్సుత్తులో మంచు అనుమతి లేకుండా జరిగే స్థిరాస్తుల బదిలీలుకూడా చెల్లవు.

బరిస్సాలో షెడ్యూలు ప్రాంతాలలోకి షెడ్యూలు తెగలవారు భూములపై అప్పులు గల హక్కులను పరాధీనం చెయ్యడాన్ని చట్టం నిరోధిస్తున్నది. ఈ చట్టంలోనికిని ఒక సవరణద్వారా షెడ్యూలు తెగలవారు తమ భూములను గిరిజనుల సంఘాలు బదిలీ చెయ్యడానికి వీలు కలిగింది. ఇదే చట్టానికి క్రొత్తగా మరో సవరణకూడా జరిగిపోతున్నది. గిరిజన భూములను అనుమతిలేకుండా స్వాధీనపరచుకొన్న గిరిజనేతరులకు వడ్డీచే అర్థాదాయ పెంచడానికేగాక. ఇలా అనుమతిలేకుండా గిరిజనుల భూములను స్వాధీనం చేసుకొనడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించడానికి. వారికి రెండేళ్లదాకా కఠిన శిక్షలేక లేక రూ. 2 వేలదాకాజుర్మానా లేక, ఈ రెండూ విధించడానికి ఈ సవరణ చట్ట వీలు కలుగుతుంది.

## గిరిజనుల ఆర్థికాభివృద్ధి

చట్టసంబంధమైన ఈ చర్యలన్నీ గిరిజనులకు భూమిపైగల హక్కులను పరిరక్షించడానికి ఉద్దేశించినవి. అయితేఇవి తమ భూములను గిరిజనేతరులకు స్వాధీనం చెయ్యవలసిన అవసరం వారికితలెత్తి కలగకుండా చూడాలంటే వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచాలి. ఇదేలక్ష్యంతో, గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఒక కార్యక్రమం అమలు చేస్తున్నారు.

## కేంద్రప్రభుత్వ పథకం

వీటన్నిటికి తోడుగా కేంద్రప్రభుత్వం కేంద్రరంగంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం చేపట్టి చేపట్టింది. కొన్ని గిరిజన ప్రాంతాలను ఎన్నుకోనేసి ఈ కార్యక్రమం క్రింద వారి సమగ్రాభివృద్ధికి కృషి జరుపడం జరుగుతున్నది. ఈ కృషిలో భాగంగా వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన పథకాలు, ఉద్యానవనాల పెంపకం, మామిడి మెరుగుపరచడం, మామిడి పరిరక్షణ, భూములను గిరిజనులకు పంపిణీ, మొదలయినవాటికి సంబంధించిన పథకాలు అమలు పరచడం జరుగుతున్నది. ఇవే కార్యక్రమం క్రింద గిరిజన సహకార సంఘాలను పటిష్టం చెయ్యడం, గ్రామ ప్రాంతాలలోవ్యవసాయ ఉత్పత్తులు, అటవీ, ఉత్పత్తుల పరిరక్షణ క్రమంగా ప్రోత్సహించడం, రాష్ట్రస్థాయిలో సంఘం, అమ్మకం సంస్థల ఏర్పాటు మొదలైన చర్యలుకూడా తీసుకోబడుతున్నాయి.

ఇలాంటి ప్రతిప్రాజెక్టులన్నీ 10 వేల గ్రామాలకు పనుచేస్తాయి. లేక 70 వేల మంది గిరిజనులకు (రెండు హెక్టార్ల కన్నా నీటిపారుదల సౌకర్యం ఉన్న, లేక హెక్టార్ మెట్టభూమి ఉన్నా

(మరో 6వ పేజీలో)

# పంచాయతీ రాజ్

(3వ పేజీ తరువాయి)

మొట్టమొదటి సారిగా అమలు పరచిన పనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్షిణాదిని మనం సగర్వంగా చెప్పుకోవచ్చు. 1958లో జిల్లా కౌన్సిళ్లకు చెప్పున తాత్కాలికంగా మొత్తం 20 పంచాయతీ సమితులు ఏర్పాటు చేయబడ్డాయి. ఇవి ఒక సంవత్సరం కాలం వరకు పని చేయడానికి ప్రభుత్వం అనుమతించింది. వీటి అనుభవం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 1959 నవంబరు1వ తేదీన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు. జిల్లా పరిషత్ చట్టాన్ని తయారు చేసింది. పంచాయతీరాజ్ సంస్థల పరిణామంలో ఇది చెప్పుకోదగ్గ మట్టం.

## త్రివిధ స్థాయిల పద్ధతి

జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తు, బ్లాకు స్థాయిలో పంచాయతిసమితి,గ్రామస్థాయిలో పంచాయతీ. యీ మూడు విధములుగా ఏర్పాటు చేయబడిన పంచాయతీ సంస్థల పర్యవేక్షణ క్రింద తొలిసారిగా ప్రణాళిక పథకాలు అమలు కావడం ఆరంభమైంది. ప్రజలు ప్రజాప్రతినిధులు ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

1975-76 బడ్జెటులో సామాజికాభివృద్ధి కొరకు రూ. 14.09 కోట్లు కేటాయింపబడినాయి. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ సిబ్బంది. శిక్షణ కేంద్రాలు, ప్రయుక్త పౌష్టిక ఆహార కార్యక్రమం, గ్రామీణ నీటి సరఫరా పనులు మున్నగునవి చేరివున్నాయి. ఇంతేకాక పంచాయతీరాజ్ సంస్థలకు సహాయంచేయడానికి పంచాయతీరాజ్ శాఖతోపాటు వివిధ శాఖలు కలిసి మొత్తం రూ. 89.02 కోట్లు కేటాయించాయి. ఈ కార్యక్రమాల్లో ప్రజారోగ్యం నీటిసరఫరా చిన్నతరహా నీటిపారుదల, రోడ్లు వంతెనలు, సామాజిక అభివృద్ధి మున్నగునవి చేరి వున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 21 జిల్లా పరిషత్తులు 324 పంచాయతి సమితులు 1591 గ్రామ పంచాయతీలు వున్నాయి.

## ప్రయుక్త పౌష్టిక ఆహార కార్యక్రమం

పంచాయతీరాజ్ సంస్థలు అమలుజరుపుతున్న ప్రయుక్త పౌష్టిక ఆహార కార్యక్రమం గ్రామసీమల్లో ప్రజలఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించబడింది. బడిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు ఈ కార్యక్రమంద్వారా మేలు చేకూరుతున్నది. కోళ్ళపెంపకం, చేపల పెంపకం పూళ్ళల్లో కూరగాయల పెంపకం, వాటిని పంపిణీ చేయడం ఈ కార్యక్రమంలో చాలా ముఖ్యమైన అంశాలు. ఈ పథకం అమలుకు యునిసెఫ్, కేర్ సంస్థలు తోడ్పడుతున్నాయి. ఈ కార్యక్రమం 70 పంచాయతీలలోని600గ్రామాల్లోఅమలు జరుగుతున్నది. నీటిసరఫరా,చిన్నతరహా నీటిపారుదల పనరుల మరమ్మతులు, రవాణా అభివృద్ధి కార్యక్రమాలు కూడా అమలు పరచబడుతున్నాయి.

పంచాయతీరాజ్ సంస్థల పని విధానాలను సమీక్ష చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 1964లో పాటిల్ కమిటీని, 1967లో రాజు కమిటీని, 1968లో వెంగళరావు కమిటీని నియమించింది. ఈ కమిటీలు చేసినసిఫారసులను అమలుపరచడంవల్ల ఈసంస్థలు పటిష్టంగా పని చేయడానికి వీలు కలుగుతున్నది.

ప్రజల కొరకు ఏర్పాటు చేయబడినట్టివి పంచాయతీరాజ్ సంస్థలు కనుక ఈ సంస్థలు బాగా అభివృద్ధి చెందడానికి వీలు వుంది. ఈ విషయాన్ని ఇప్పుడు జరుగుతున్న రాజకీయపరిణామాలు మనకు స్ఫురింపచేస్తాయి.

# సాలెగూడు

(3వ పేజీ తరువాయి)

సింది. ఆ సర్టిఫికేట్లలో అందలమెక్కినవారినే హేళనచేసే యీ నడమంత్రపు సిరిగాళ్ళకు సిగ్గులజ్జలా: కొందలికసిగిన ఉంది. బండ బూతులు తిట్టాలని యింకా ఏమేమోచేయాలని.వీళ్ళంపిరినీ.చివరకు తన లోడబుట్టిన అక్కనికూడా.

రెండుమూడుసార్లు ధైర్యంచేసి రావు లమ్మను అడిగాను. "బావరోచెప్పి ఏదైనా అయిపోట్లాను సర్టిఫికేటు తెప్పించి నాకూ ఓ కానిస్టేబుల్ ఉద్యోగంయిప్పించమని!" పాపం రావులమ్మ కూడా కాస్త ధైర్యం తెచ్చుకొని అడిగింపిహూ: రంగారావు ఖచ్చనలేచాడు "నా బావమరిది అనిచెప్పుకుంటూ నా దగ్గర కానిస్టేబుల్‌గా వేయించినా: ఇంకానయం. చప్రాసిగా వేయించమనలేదు. తక్కువబుద్ధులు లేక ఆలోచనలు కుక్కుసుతెచ్చి సింహాసనంపీట కూడాపెట్టినట్టయింది. నీకేం తక్కువయిందని నీతమ్ముడికేంతక్కువయింది.ముప్పూ బలాతని అరిగించుకోలేక ఇలగల్లా కొట్టుకుంటున్నాడు." అంటూ తిట్లదండకం చదివాడు రంగారావు ఆ తరువాత కూడా చాలా సార్లు కొండలు తెగించి "నాకోదారి చూపండి-బాబోచెప్పు" అన్నా, రావులమ్మ మాత్రం మళ్ళీ అడగలేదు. మొండి ధైర్యంతో నాకే అతిగాను. రంగారావు తిట్లతోకాకుండా బాటుఎత్తాడు. రావులమ్మ మొట్టునపీరుస్తూ యిద్దరి మధ్యకొచ్చి నిలబడింది.

కొండలికి ఎక్కడలేని విసుగు విరక్తి కలిగింది.

"పోనీ హరిజనులకు ఏవో అప్పులు యిస్తున్నారట. ఒక దుకాణం తెరుస్తాను. అప్పు యిప్పించమన్నాడు. "కొండలు" మీ మనం హరిజనులకూ.యీఇన్లా మళ్ళీ గట్టిగా ఆ మాటలంటే వంపేనా అన్నాడు రంగారావు. "వంపేస్తా" అని మాట అన్నాడు కాని కొండలి కంఠమందు తనఅక్క కోపాన్ని కనిపించకపోతే నిజంగానే చేసేవాడు. చేయలేక "పాడె", అంటూ పళ్ళటిగించాడు.

కొండలు రాత్రికి భోజనంచేయలేదు. అసలు కొండలు అస్సంతి నగేదనే విషయం అయింట్లో ఎవరికీ తెలిసినట్టు కూడాలేదు. కొండలు యిక అయింట్లో ఉండలేనని ఉంటే ఊరిదాక ఉక్కిరి బిక్కిరై చచ్చిపోతానని తుక్కు నిర్ధారించుకున్నాడు.

దరిద్రాను మధ్యతరగతి సంసారైతే వాడే దరిద్రానికి నిజమైన శత్రువు అని తెలిసింది కొండలికి.

"ఈ కుతర్కపు విషయంకుండి. యీ సాలెగూటినుండి బయటపడాలి. పారిపోవాలి. ఎక్కడైతేకుటలం. అంతస్తు సమాజపు సంప్రదాయం మధ్యపెట్టి మిద్యా భ్రమలు లేకుండా ఉంటయో అక్కడికి మనిషి మనిషిగా మమత మానవతలతో స్నేహపూర్వకంగా స్వతంత్రంగా బ్రతుకగలవో అక్కడికి అలాంటి నవనమాజంలోకి-నవ చైతన్యంలోకి-అ సమాజం వాసవలో కనిపించకుండేచోటికి.ఎన్నిఅవరోధాలువచ్చినా, ఎదిరించితెగించిఎదురుపోరాడి సాధిస్తాను. నూతనయుగం సృష్టిస్తాను!"

ధృఢనిశ్చయంతో తూర్పుదిక్కు వరుగెత్తాడు కొండలి.


# దేనా బ్యాంక్

వారి డిపాజిట్‌దారులకు, ఖాతాదారులకు దీపావళి శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేస్తూ, ఈ శుభసమయంలో ఒక కొత్త పొదుపు పథకాన్ని ప్రవేశపెడుతున్నారు

నెలనెలా, మీ డబ్బు త్వరత్వరగా
దొంతర దొంతర్లుగా పెరిగేందుకు మార్గం
దేనా బ్యాంక్
సమృద్ధి డిపాజిట్ పథకం



ఇప్పుడే రూ. 1,000 పెట్టుబడి పెట్టండి. ఆ పైన 61 నెలల తర్వాత రూ. 1,659 గానీ, 120 నెలల తర్వాత రూ. 2,707 గానీ, 240 నెలల తర్వాత రూ. 7,328 గానీ, అందుకోండి.

మీరు ఆదా చేసిన డబ్బుపై అధికంగా ఆర్జించేందుకు, ఇదిగో ఒక సులభ మార్గం. దేనా బ్యాంక్ వారు కొత్తగా ప్రవేశపెడుతున్న సమృద్ధి డిపాజిట్ పథకం, సంవత్సరానికి 8.3% నుండి 31.64% వరకు మీకు వడ్డీని ఆర్జించి పెడుతుంది. ఎందుకంటే, ఇందులో ప్రతినెలా వడ్డీ, కట్టి కలుపబడుతుంది. ఫలితంగా మీకు వడ్డీతో పాటు వడ్డీపై వడ్డీ కూడా లభిస్తుంది.

ఇతర వివరాల కోసం మీకు దగ్గరగా ఉన్న దేనా బ్యాంక్ బ్రాంచిని సంప్రదించండి.

దేనా బ్యాంక్
(భారత ప్రభుత్వ యాజమాన్యం)
హెడ్ ఆఫీస్: పాన్సుపట్ రోడ్, న్యూఢిల్లీ 400 023.

RATAN BATRA DR/TEL/284



# మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది





హనీబీ బ్రాందీ చవిచూడండి. ఒక్కసారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి




మార్కెట్ చేయువారు హెర్‌బర్ట్‌సన్స్ లిమిటెడ్

హనీ బీ బ్రాంది